ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -315 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 2 మార్చి 2026

## అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో
# ఖమేనీ మృతి

- అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- మొత్తం 201 మంది మృతి
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ట్రంప్
- ఫోటోలు విడుదల చేసిన వైట్‌హౌస్
- మధ్యప్రాచ్యంలో భయం..భయం
- దాడుల్ని ఖండించిన రష్యా, చైనా



**టెహ్రాన్,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడులను, ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసనలకు పిలుపునిచ్చాయి ఇండియాలోని పలు ముస్లిం సంఘాలు. ఈ మేరకు అన్ని ముస్లిం సంఘాలు ఖమేనీ మృతికి సంతాపం తెలపాలని, మతపరమైన కార్యక్రమాలు నిర్వహిం చాలని లక్నోలోని మౌలానా జవ్వాద్ పిలుపునిచ్చాడు. మరోవైపు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ (ఏఐఎంపీఎల్‌బీ) జనరల్ సెక్రెటరీ మౌలానా యాసూబ్ అబ్బాస్ కూడా దీనిపై స్పందించాడు.

మిగతా2లో...

## భారతదేశ డీఎన్ఎలోనే
# 'మధ్యవర్తిత్వం'
### - సిజెఐ జస్టిస్ సూర్యకాంత్



**అమరావతి సమీపంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ...**
**సీజేఐ చేతులమీదుగా శంకుస్థాపన**
**రూ.165 కోట్ల వ్యయంతో 4.83 ఎకరాల్లో భారీ నిర్మాణం**
**ఒకేసారి 120 మంది జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు**
**ఆధునిక హంగులతో అకాడమీలో నాలుగు ప్రత్యేక బ్లాకులు**

**విజయవాడ:మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** న్యాయాన్ని అందించడంలో మధ్యవర్తిత్వం అనేది ఒక ముఖ్యమైన సాధనమని, దీన్ని కేవలం ప్రత్యామ్నాయంగా కాకుండా ప్రాధాన్యత కలిగిన పద్ధతిగా చూడాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విజయవాడ పటమటలోని అంత్రా లక్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ సింపోసియం ఆన్ మీడియేషన్ డైలాగ్ యాస్ కార్నర్ స్టోన్ ఆఫ్ జస్టిస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన

మిగతా2లో...

## వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు
### - ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు సరెండర్




## తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి
### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఇరాన్‌తోపాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు

మిగతా2లో...

## పేదల ఇళ్ల కూల్చివేత
# క్రూరమైన చర్య

- ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతిచ్చింది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- గంధంగూడ నుంచి మధుపార్క్ వరకు మూసీ బాధితులకు అండగా పాదయాత్ర

**హైదరాబాద్,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షాకోట్ గంధం గూడ, కేకే నగర్-2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు





# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు


- 18 మంది మృతి
- డెటోనేటర్‌కు వైర్‌ను కలుపుతున్న సమయంలో ఘటన

**నాగ్‌పూర్ :మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 18 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు

మిగతా2లో...

# సెమీస్‌కు భారత్

- విండీస్‌పై 5 వికెట్లతో ఘన విజయం
- ఛేదనలో దంచికొట్టిన సంజు శాంసన్
- వెస్టిండీస్195/4భారత్ 199/5




**న్యూఢిల్లీ, మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఉత్కంఠకు తెరపడింది. కరీబియన్లతో నాకౌట్ ఫైట్‌లో ఆతిథ్య భారత్ పైచేయి సాధించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో విండీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఛేదనలో సంజు శాంసన్ (97 నాటౌట్) అర్థ సెంచరీతో చెలరేగగా, తిలక్ వర్మ (27) రాణించాడు. టీ20 ప్రపంచకప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తలపడనుండగా.. రెండో సెమీస్‌లో భారత్‌తో ఇంగ్లాండ్ ఢీకొట్టనుంది.కోల్‌కతా , కోల్‌కతా ఉత్కంఠరేపిన సూపర్8 పోరులో వెస్టిండీస్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ సంజు శాంసన్ (97 నాటౌట్, 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగటంతో 196 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. తిలక్ వర్మ (27, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17) విలువైన ఇన్నింగ్స్‌లు


## 15వ తేదీలోపు పట్టాలు
# ఇందిరమ్మ ఇండ్లు

**దళారుల 'దగా'పై ఉక్కుపాదం**
**బాధితులకు 'సర్కారు' దన్ను**

**'అండగా నిలుస్తాం.. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది' : వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి హామీ**




# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..



**హైదరాబాద్,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హత్యను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఖండించారు. ఖమేనీ హత్య నిరంకుశ చర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమేనీ హత్య నిరంకుశమైంది. నైతిక విలువలు,

మిగతా2లో...

# సెమీస్‌కు భారత్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40, 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు,3 సిక్స్‌లు), రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ఛేదనలో చెలరేగిన సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.**చెలరేగిన శాంసన్** భారత్ లక్ష్యం 196 పరుగులు. భీకర ఫామ్‌లో ఉన్న భారత్‌కు పెద్ద కష్టం కాదు. కానీ అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) రెండేసి బౌండరీలు బాదినా వికెట్ నిలుపుకోలేదు. 41/2తో భారత్ కష్టాల్లో కూరుకోగాడ సంజు శాంసన్‌తో కలిసి సూర్య కుమార్ యాదవ్ (18) విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. పవర్‌ప్లే తర్వాత దూకుడుగా ఆడిన సూర్య, సంజు.. విండీస్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. సూర్యకుమార్ యాదవ్ అవుటైనా.. తెలుగు తేజం తిలక్ వర్మ (27)తో కలిసి సంజు శాంసన్ అదరగొట్టాడు. ఈ ఇద్దరు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లో సంజు శాంసన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా.. భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించింది. పవర్‌ప్లేలో అకీల్ హుసేన్, మిడిల్ ఓవర్లలో షమర్ జోసెఫ్ వికెట్లు పడగొట్టి ఉత్కంఠ పెంచినా.. సంజు శాంసన్ ఓ ఎండ్‌లో బలంగా నిలబడ్డాడు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (17) వికెట్ పడినా.. శివం దూబె (8 నాటౌట్)తో కలిసి సంజు శాంసన్ లాంఛనం ముగించాడు.**విండీస్ సమిష్టిగా** టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పవర్ హిట్టర్లతో కూడిన విండీస్ బ్యాటింగ్ లైనప్ సమిష్టిగా రాణించింది. ఓపెనర్లు షాయ్ హోప్ (32), రోస్టన్ ఛేజ్ (40) తొలి వికెట్‌కు అదిరే ఆరంభం అందించారు. షిమ్రోన్ హెట్‌మయర్ (27), రూథర్‌ఫోర్డ్ (14) సిక్సర్లతో ఎదురుదాడి చేసినా.. ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్) ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అందరూ మెరవటంతో విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జశ్‌ప్రీత్ బుమ్రా (2/36), వరుణ్ చక్రవర్తి (1/40), హార్దిక్ పాండ్య (1/40) వికెట్లు పడగొట్టారు.

# మూసీ సుందరీకరణ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితు లతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బాధితులతో మాట్లా డుతూ వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ మూసీ సుందరీకరణ ముఖ్యమే కానీ ఇండ్లను ధ్వంసం చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిం చారు. 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేయడం తగదన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమ తులు ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లు లు చెల్లిస్తు న్నారని తెలిపారు. నిర్మించుకున్న ఇండ్లపైన ఈఐఎంలు, అప్పులు ఉన్నాయ న్నారు. అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దని తెలిపారు. సుందరీకరణ పేరుతో వేలకోట్ల రూ.లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.16వేల కోట్లతో సుందరీకరణ చేయొచ్చని డీపీఆర్ ప్రజెంటేషన్ చేశామ న్నారు. రేవంత్‌రెడ్డి దగ్గర ఇలాంటి డీపీఆర్ లేదా అని ప్రశ్నించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామ న్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్ల గూడ, నార్సింగి అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్, మందా రవీందర్‌రెడ్డి, ముక్తార్ పాషా, విష్ణు వర్ధన్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మా ఇండ్లను కూల్చొద్దని సీఎంకు చెప్పండి : చిన్నారి** మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లను కూల్చొద్దని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని, కావాలంటే నా కిడ్డీ బ్యాంకు, బొమ్మ తీసుకో వాలని ఓ చిన్నారి ఏడ్చుకుంటూ ఇండ్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కేటీఆర్‌ను కోరాడు.

# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

శిథిలాల కింద చిక్కుకున్నట్టు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మృతదేహాలు గుర్తుపట్ట లేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుం బాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటిం చడంతోపాటు, ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. భద్రతా ప్రమాణాల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర సాంకేతిక లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభు త్వం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారతదేశ డిఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

(మొదటి పేజీ తరువాయి)

మధ్యవర్తిత్వాన్ని పురాతన కాలం నుంచీ మన దేశంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం అనేది భారతదేశ డిఎన్ఎలోనే ఉందని, వేల ఏళ్ల నాటి చరిత్ర దీనికి ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు పాండవులకు, కౌరవులకు మధ్య శాంతి కోసం చేసిన ప్రయత్నాన్ని మొదటి అధికారిక మధ్యవర్తిత్వంగా ఉదహరించారు. మధ్యవర్తిత్వాన్ని కోర్టులు కచ్చితంగా అందరికీ తెలిసేలా చేయాలని, 2023లో వచ్చిన మధ్యవర్తిత్వ చట్టం వల్ల దీనికి ఒక చట్టబద్ధత లభించిందని, దీనిద్వారా జరిగే పరిష్కారాలు కోర్టు డిక్రీతో సమానంగా అమలు చేయబడతాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మీడియేషన్ విషయంలో ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రితో చేసిన మీడియేషన్ విజయవంతమైందన్నారు. ఎపి ప్రభుత్వం రైతులతో జరిపిన చర్చలు ఫలితమే అమరావతి అని పేర్కొన్నారు. మీడియేషన్‌ను లీగల్, ప్రొఫెషనల్ కల్చర్‌లో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జడ్జిగా ఉన్న సమయంలో అమెరికాలో సెటిల్ అయిన ఒక వ్యక్తి వారసత్వ ఆస్తి గురించి తనను ఓ న్యాయవాదిగా సంప్రదించారని తెలిపారు. ఎందుకు మీరు మీ సోదరునితో మాట్లాడకూడదని తాను చెప్పానని, ఆరు నెలల తర్వాత ఆయన కనిపించి నా ఫ్యామిలీనీ, నా సోదరుడిని నేను దూరం చేసుకోలేదని చెప్పారని వివరించారు. మీడియేషన్‌కు ఉన్న శక్తి అలాంటిదని అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జితేంద్రకుమార్ మహేశ్వరి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం-2023 న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గిస్తుందన్నారు. న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ఒక సంస్కరణగా మారి, తక్కువ ఖర్చుతో త్వరగా న్యాయం అందించే మార్గంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎపి లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా దాదాపు రెండు లక్షల కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్. భట్టి, జస్టిస్ జోరుమాల్యా బాగ్చీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సాయి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జిల్లా జడ్జిలు, జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు, బెజవాడ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు

**ఖమ్మం,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.**'అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతీ పేదవాడికి ఈ నెల 15 లోపు ఇండ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం' అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఖమ్మం ఐడీఓసీలో ఆదివారం బాధితులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు.**డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ..** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేండ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.**చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు..** గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతు న్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. కేవలం ఇండ్ల స్థలాల పట్టాలు



ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రయినేజీతో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నియో జకవర్గాల వారీగా బాధితులను గుర్తించి, వారి ప్రాంతాల్లోనే పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు.**శవాల మీద చిల్లర ఏరుకోవద్దు..** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నేతలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చొని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని దుయ్య బట్టారు. మీ పార్టీ ఏదైనా సరే.. నిజమైన పేదలైతే ప్రభుత్వం ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. **అర్హులకే పట్టా.. మార్చి 15 'డెడ్ లైన్'** గతంలో లబ్దిపొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ నెల 15న తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల ఆర్డర్లు అందజేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మృతి

(మొదటి పేజీ తరువాయి)

నెతన్యాహు దిష్టిబొమ్మలు దహనం చేస్తామని కూడా ప్రకటించాడు. ఖమేనీ మృతికి నిరసనగా దేశంలోని షియా వర్గం ముస్లింలు మూడు రోజులు సంతాపం ప్రకటించాడు. ఈ సందర్భంగా అందరూ నల్ల రంగు బ్యాడ్జీలు, దుస్తులు ధరించాలని, ఇంటిపై నల్ల రంగు జెండాలు ఎగరేయాలని, ప్రత్యేక ప్రార్థనలు జరపాలని కూడా అబ్బాస్ పిలుపునిచ్చాడు. ఏఐఎంపీఎల్‌బీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, లక్నో షహర్ ఖాజీ మౌలానా ఖలిద్ రషీద్ మాట్లాడుతూ ఖమేనీని అంతమొందించడాన్ని ఖండించాడు.అంతర్జాతీయ సమాజం ఈ దాడిని ఖండించాలని కోరాడు. సున్నీ ముస్లింలు కూడా మసీదుల్లో ఖమేనీకి ప్రత్యేక ప్రార్థనలు జరపాలని సూచించాడు. మరోవైపు షియాకు చెందిన మౌలానా కల్బే జవ్వాద్ ఖమేనీ హత్యను ఖండించాడు. ఆయనను చంపడం శతాబ్దంలోనే అతిపెద్ద విషాద ఘటనగా అభివర్ణించారు. మరికొందరు ముస్లిం లీడర్లు కూడా ఖమేనీ హత్యను ఖండించారు. ఈ మేరకు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

# వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

**రాయ్‌పూర్ మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.**స్పెషల్ జోన్ కమిటీ స్థాయి సభ్యుడు వికాస్ సహా 15మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా ఉన్నారు. మహాసముంద్ జిల్లాలో భద్రతా సిబ్బంది ఎదుట వారంతా లొంగిపోయారని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదివారం తెలిపారు. రాయ్ పూర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన వారంతా బలంగిర్- బర్గఢ్- మహాసముంద్ విభాగానికి చెందిన వారని, ఈ విభాగం ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు వికాస్ మావోయిస్టు సంస్థ వెస్ట్ సబ్-జోనల్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వారి నుంచి ఎకె-47 రైఫిల్స్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్ఎస్), రెండు ఐఎన్ఎస్ఎస్ రైఫిల్స్, మూడు 303 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత రెండేళ్లలో 532మంది మావోయిస్టులు మరణించగా, 2,700మందికి పైగా లొంగిపోయారు. సుమారు రెండు వేలమందిని అరెస్ట్ చేశారు.

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని తెలిపారు.ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని రేవంత్ ఆకాంక్షించారు.

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ చట్టాలు ఉల్లంఘించి హత్య చేశారు. ఖమేనీ కుటుంబానికి, ఆయన సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి. రష్యా ఎప్పుడూ ఖమేనీని గుర్తుంచుకుంటుంది. ఆయన తన అద్భుతమైన పాలనతో ఇరుదేశాల మధ్య సంబంధాల పెంపునకు కృషి చేశారు" అంటూ పుతిన్ పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌కు పుతిన్ తన సంతాప సందేశాన్ని పంపించారు. ఖమేనీ హత్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సమాచార లోపంతోనే శారదా పీఠం

# భూములపై గందరగోళం

- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుంటాం
- మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు
- పీఠానికి అండగా ఉంటాం : శారదాపీఠం భూముల్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్‌మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని చెప్పారు. తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దానికోసం తమకేం భేషజాలు లేవని అన్నారు. దానిలో భాగంగానే శారదాపీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామనీ, స్థానికులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# రేపు యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.**



ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

# సుజల ప్లాంట్ల పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వండి

## 10వ తరగతిలో 100 % ఉత్తీర్ణత లక్ష్యం -జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి




**నంద్యాల, బ్యూరోమార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య నివారణతో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు శుద్ధజలాన్ని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారి అధ్యక్షతన గ్రామీణ నీటిసరఫరా, విద్యాశాఖ, పౌర సరఫరాలు, 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ మరియు 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనాల బడ్జెట్ తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి గారు, ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను పూర్తిగా నివారించడం తో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు శుద్ధమైన తాగునీటిని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎనిమిది మండలాల్లో ఎన్ని సుజల ప్లాంట్లు పనిచేస్తున్నాయి, వాటి స్థితిగతులు ఎలా ఉన్నాయి అనే అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా రంగానికి సంబంధించి 'నాడు-నేడు' కార్యక్రమం కింద వివిధ పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తి అయిన పనులకు సంబంధించిన బకాయి బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్‌తో పాటు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులందరూ ఆమోదించాలని కోరారు. అలాగే వివిధ స్థాయి సంఘాలు (స్టాండింగ్ కమిటీలు) తీసుకున్న తీర్మానాలను కూడా సభ ద్వారా ధృవీకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, విద్యా రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని చైర్మన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### బడ్జెట్ సారాంశం (అన్ని గణాంకాలు కోట్లలో)

**2026-27 అంచనా బడ్జెట్: సుమారు 724.11 కోట్లు ఆదాయం, 718.77 కోట్లు వ్యయం అంచనా.**

**2025-26 సవరించిన బడ్జెట్: 586.03 కోట్లు.**

పోలిక: 202526 అసలు అంచనా బడ్జెట్ (830.78 కోట్లు)తో పోలిస్తే సవరించిన బడ్జెట్‌లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అభ్యర్థనలు, సమస్యలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమగ్రంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూనెపల్లె నుండి కోవెలకుంట్ల వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న బోర్లు ప్రభావితమవుతున్నాయని స్థానిక ఎంపీపీ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, జాతీయ రహదారి అధికారులతో చర్చించి బోర్ల పునరుద్ధరణకు చర్యలు చేపడతామని తెలిపారు. డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, తరగతి గదులు సరిపోక విద్యార్థులు నేలపై కూర్చుని చదువుతున్న పరిస్థితి ఉందని సభ్యులు పేర్కొన్నారు. డెస్కులు, ఇతర కనీస వసతులు అందలేదని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారుల బృందంతో స్థల పరిశీలన జరిపించి అవసరమైన సదుపాయాలు, ముఖ్యంగా ఫ్లోరింగ్ పనులు తక్షణమే పూర్తి చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. డోన్ ప్రాంతంలో రేషన్ కార్డులకు పిల్లల పేర్లు చేర్చడంలో సమస్యలు ఉన్నాయని జెడ్పీటీసీ సభ్యుడు వెల్లడించారు. వెంటనే స్పందించిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ద్వారా అర్హుల వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని జిల్లా సరఫరాల అధికారిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నాణ్యత నియంత్రణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిలో హార్డ్‌నెస్, రసాయన పరామితులను నిరంతరం పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నియమితంగా తనిఖీలు చేయకపోతే మెంబ్రేన్‌లలో బ్యాక్టీరియా పెరిగి నీరు అనారోగ్యకరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్మాణ పనులు ప్రభుత్వ విభాగం చేపడుతుందే గానీ నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలదేనని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు లేదా జిల్లా పరిషత్‌లు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. అవసరమైతే ఉన్నత స్థాయి సంస్థలు బాధ్యత తీసుకోవాలన్నారు. డోన్ వాటర్ గ్రిడ్‌ను రూ. 450 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనంగా నంద్యాల జిల్లాలో మరో ఐదు వాటర్ గ్రిడ్‌ల కోసం సుమారు రూ. 2,500 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్ పరిశీలన పూర్తై, మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొత్తపల్లె మండలంలోని బావాపురం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు చేసిన విజ్ఞప్తిని గమనించి, గతంలో నిలిచిపోయిన పనులను సమీక్షించి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి సరఫరా కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే సభ్యుల సూచనలు కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాణ్యం మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామంలో పైప్‌లైన్ ఏర్పాటుకు రూ. 4 లక్షలు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్‌ను కోరారు. అదేవిధంగా గడివేముల మండలంలోని పైబొగుల గ్రామంలో బోర్ తవ్వకం, పైప్‌లైన్ ఏర్పాటుకు సుమారు రూ. 5 లక్షలు అవసరమని తెలిపారు. అలాగే అదే మండలంలోని వాల్మీకి నగర్‌లోని వాల్మీకి గేరి, బోయ గేరి ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున అక్కడి పనుల కోసం మరో రూ. 4 లక్షలు కేటాయించాలని కోరారు. ఇక అలగనూరు రిజర్వాయర్ కట్ట 2021లో తెగిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లోనే మరమ్మత్తులు చేపట్టి ఉంటే సుమారు రూ. 3 కోట్లతో పనులు పూర్తయ్యేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే వరదల ప్రభావంతో నష్టం మరింత పెరగడంతో ప్రస్తుతం మరమ్మత్తుల ఖర్చు సుమారు రూ. 36 కోట్లకు చేరిందని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ మొత్తాన్ని కేటాయించిందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు సాగునీటి శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేసినట్లు వెల్లడించారు.

## కల్లూరు మండలం గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రంలో

# తల్లిదండ్రుల ఇబ్బందులు

### తాగునీరు, నీడ లేక ఆవేదన -ఎండ తీవ్రతలో నీటి కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు -అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

**కల్లూరు ప్రతినిధి, మార్చి 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని జగన్నాథం గట్టు ప్రాంతంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఆదివారం రోజునఐదవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను తీసుకువచ్చిన తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



అడవి మరియు కొండ ప్రాంతంలో ఉన్న ఈ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాగడానికి నీటి సౌకర్యం లేకపోవడం, నీడ లేకపోవడం వల్ల ఎండ తీవ్రతలో వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. భగభగ మండుతున్న ఎండలో చిన్న పిల్లలను తీసుకుని వచ్చిన తల్లిదండ్రులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష కోసం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే అక్కడ కనీసం తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు, ఎందుకంటే ఇక్కడ నీళ్లు తెచ్చుకోవాలన్న కూడా ఇది కొండ ప్రాంతం కావడంతో ఇక్కడ ఏమి తెచ్చుకోవాలన్న దొరకడం చాలా కష్టం వారు ఆవేదన వ్యక్తం చేశారు,

పరీక్షలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రుల కోసం తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సంబంధిత గురుకుల పాఠశాల అధికారులు మరియు జిల్లా అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరీక్ష కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

## కొత్తూరు సుబ్బారాయునికి ఒక కేజీ వెండి నాగ పడిగె విరాళము.



**పాణ్యం ప్రతినిధి, మార్చి 01,(ప్రజారిపబ్లిక్ న్యూస్).** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఒక కేజీ యాభై గ్రాముల వెండి నాగపడిగె మరియు అన్నదానమునకు నిత్యవసర సరుకులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన ఉప్పరి సుబ్బరాయుడు (రాజు) వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 3లక్షల 50 వేలు విలువగల ఒక కేజీ యాభై గ్రాముల వెండి నాగపడిగెను మరియు అన్నదానమునకు సుమారు 70 వేలు విలువగల నిత్యవసర సరుకులు వితరణ జేసి అన్నదానమును నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, క్రిష్ణయ్య స్వామి, దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

### నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి



**నంద్యాల క్రైం, మార్చి 1, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ ఆదివారం నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని, పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## జాతీయ సైన్స్ డే సందర్భంగా నంద్యాల జిల్లా

# పాఠశాలల్లో ఇన్నోవేషన్ అవగాహన కార్యక్రమం

**పాణ్యం, ప్రతినిధి,మార్చి,01,(ప్రజారిపబ్లిక్ న్యూస్),** జాతీయ సైన్స్ డే సందర్భంగా శాంతిరం ఇంజినీరింగ్ కళాశాల ఈ-సెల్ విద్యార్థులు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం భవిష్యత్తు భారత నిర్మాణానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఇన్నోవేషన్ అనేది పెద్ద నగరాల్లో లేదా ల్యాబ్‌లలో మాత్రమే పుట్టేది కాదు, గ్రామ పాఠశాలల్లో కూడా గొప్ప ఆలోచనలు పుడతాయి" అని ఆయన అన్నారు. విద్యార్థులు సమస్యలను గమనించి, వాటికి సరళమైన పరిష్కారాలను ఆలోచించే అలవాటు పెంచుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. ఎన్. రమాదేవి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోనూ ఒక ఇన్నోవేటర్ దాగి ఉన్నాడని తెలిపారు. పరిశీలన, సృజనాత్మకత, ధైర్యం ఉంటే చిన్న ఆలోచన కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలపై ఆసక్తి




పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాణ్యం ఏపీమోడల్ స్కూల్, బండి ఆత్మకూరు ఏపీ మోడల్ స్కూల్, కొత్తపల్లి జడ్ పి హెచ్, స్కూల్, తిమ్మాపురం ఏ పి మోడల్ స్కూల్, నెరవాడ మహాత్మా జ్యోతిరావు పూలే గర్ల్స్ స్కూల్, నంద్యాల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, గోస్పాడు ఏ పి మోడల్ స్కూల్, సిర్వెల్ల ఏ పి మోడల్ స్కూల్ & జడ్ పి హెచ్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆవిష్కరణ అంటే సమస్యను గమనించడం, భిన్నంగా ఆలోచించడం, సరళమైన పరిష్కారం సృష్టించడం అని వివరించారు.




పెద్ద డబ్బు లేదా పెద్ద యంత్రాలు అవసరం లేదని, స్మార్ట్ థింకింగ్ ఉంటే చాలు అని తెలియజేశారు. వాటర్ ఫిల్టర్ బాటిల్, రేన్ కవర్ ఉన్న స్కూల్ బ్యాగ్, ఆటో వాటర్ ట్యాప్, పశువుల సేఫ్టీ రిఫ్లెక్టర్, బోర్వెల్ వాటర్ లెవల్ ఇండికేటర్ వంటి దైనందిన జీవిత ఉదాహరణలతో విద్యార్థులను ఆలోచింపజేశారు.

మీ ఇంటి సమస్యలు, మీ గ్రామ సమస్యలు ఏమిటి,అనే ప్రశ్నలతో వాటర్ వేజ్‌టేజ్, గార్బేజ్ ఓవర్‌ఫ్లో, విద్యుత్ సమస్యలు, భద్రత అంశాలపై చర్చించారు. తరగతి గదుల్లోనే ఆవిష్కరణలు ప్రారంభమవుతాయిఅనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.

# రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ సీమ ప్రజల జీవనాడి..

- రాయలసీమహక్కుల కోసం వైఎస్ఆర్ సీపీ ఘోష..
- కడపలో 6 జిల్లాల ప్రతినిధులతో మహా రౌండ్ టేబుల్ సమావేశం..
- రాయలసీమ హక్కుల కోసం అన్ని శక్తుల ఐక్యం..
- స్పష్టమైన కార్యాచరణ..- ప్రజా ఉద్యమానికి నాంది..















**ఏపీ బ్యూరో, మార్చి 01 - (రిపబ్లిక్ న్యూస్) -** రాయలసీమ హక్కుల సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడపలోని మేడా కన్వెన్షన్ లో ఆదివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ఐక్యతగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం రాజకీయంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ సాధనపై స్పష్టమైన కార్యాచరణతో ప్రజా ఉద్యమానికి నాంది పలుకుతూ ఈ సమావేశం నిర్వహణ జరిగింది. ఈ కీలక సమావేశానికి పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, మద్దిల గురుమూర్తి, మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, ఆర్ కె రోజా, ఉషశ్రీ చరణ్, సాకే శైలజా నాద్, ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు రవీంద్రనాథ రెడ్డి, ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, రాజంపేట పరిశీలకులు సురేష్ బాబు, అనంత వెంకట్రామి రెడ్డి, కాటసాని రామ్ భూపాల్ రెడ్డి, ఎస్ వి మోహన్ రెడ్డి, బూచేపల్లె శివ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కీలక నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో నేతలు ఒకే స్వరంతో రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి కారణంగా రాయలసీమకు జరుగుతున్న తీరని నష్టం, అభివృద్ధి ఆవకాశాల కోల్పోవడం, సాగునీటి హక్కులపై పడుతున్న ముప్పు వంటి అంశాలపై తీవ్రంగా చర్చించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం కాదని, అది సీమ ప్రజల జీవనాడి అని నేతలు స్పష్టం చేశారు. ఈ హక్కు సాధన కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తృత ప్రజా ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఇకపై రాయలసీమ ప్రయోజనాల కోసం వైఎస్ఆర్ సీపీ ఇతర అనుకూల రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో చేతులు కలిపి భారీ స్థాయిలో పోరాట కార్యక్రమాలు నిర్వహించనుంది. సీమ హక్కుల కోసం రాజీ పడబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ జ్వాలలు రగిలిస్తామని నేతలు హెచ్చరించారు. రాయలసీమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ సమావేశం ద్వారా నేతలు స్పష్టమైన సందేశం ఇచ్చారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.78 అడుగులు నిర్మిస్తుంటే చంద్రబాబు వచ్చి దాన్ని 41 అడుగులకు కుదించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎత్తు కుదిస్తుంటే చంద్రబాబు కిమ్మనలేదన్నారు. ప్రతీ రైతు దీని గురించి ప్రశ్నించాలని ప్రతి ఇంట్లో చర్చ జరగాలని ఇది రాజకీయ సమస్య కాదని సజ్జల తెలిపారు. మన హక్కును మనం రక్షించుకునేందుకు చేస్తున్న పోరాటం ఇది. ప్రతి ఒక్కరూ కింది స్థాయి టీడీపీ నాయకుడి నుంచి చంద్రబాబు వరకూ వారిని ప్రశ్నించాలని కూటమిలో సభ్యులైన జనసేన, బీజేపీ నాయకులను సైతం ప్రశ్నించాలని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చంద్రబాబు వెంటనే మొదలు పెట్టాలని పక్క రాష్ట్రం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను చట్టపరంగా అడ్డుకోవాలని అడ్డగోలుగా కడుతున్న ప్రాజెక్టులను ఆపించే ప్రయత్నం చేయాలని కేంద్రంలో భాగస్వామిగా ఉంటే అదనంగా తీసుకురావాల్సింది పోయి ఉన్నవాటిని తొలగిస్తున్నారని వైఎస్ జగన్ ఆనాడు కేంద్రంలో భాగస్వామి కాకపోయినా పోలవరాన్ని 45 మీటర్లకు నిర్మిస్తే భాగస్వామిగా ఉండి చంద్రబాబు 41 మీటర్లకు కుదించేందుకు ఒప్పుకోవడం దారుణమని చంద్రబాబు 2014 -19 మధ్య పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నం చేస్తే జగన్ వచ్చాక పోరాడి నిధులు సాధించి 45 మీటర్ల మేర పనిచేశారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడాన్ని వదిలేసి ఎప్పుడో దశాబ్దాలు పట్టే ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారని మా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ముందుచూపుతో చేపట్టిన ప్రాజెక్టు రాయలసీమ లిఫ్ట్ దాన్ని నిలబెట్టుకోవడం తక్షణ కర్తవ్యమని రాష్ట్ర రైతాంగంపై చంద్రబాబు కొట్టబోతున్న దెబ్బ ఎంత నష్టాన్ని చేకూరుస్తుందో ప్రజలు గమనించాలని పక్క రాష్ట్రాలు అడ్డగోలు ప్రాజెక్టులు కడుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదో అర్థం కావడం లేదన్నారు. కనీసం ఖండించడమైన లేదా. అసెంబ్లీలో తీర్మానం చేయడానికి కూడా ఉపక్రమించడం లేదు. రాయలసీమ లిఫ్ట్ కోసం ప్రజలందరూ భాగస్వామ్యులయ్యేలా మేమంతా ముందుకు అడుగులు వేస్తామని ఆ దిశగా నేడు గ్రేటర్ రాయలసీమ నేతలమంతా సమావేశమయ్యామని సజ్జల పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం పెంచి వారిని కూడా ఉద్యమంలోకి తీసుకురావాలని నిర్ణయించామని కలిసి వచ్చే పార్టీలు, ప్రజా సంఘాలన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామని ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో చంద్రబాబు ద్రోహంపై చర్చ జరిగేలా చైతన్యవంతులను చేస్తామని దీనిలో భాగంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ, కూటమి నేతలపై ఒత్తిడి తీసుకొస్తామని కళాశాలలు, యూనివర్సిటీల్లోనూ యువతలో చర్చ జరిగే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని భవిష్యత్తులో మా పార్టీ అధినేత వైఎస్ జగన్ కూడా ఉద్యమంలో పాల్గొంటారు. ఇది రాజకీయ అంశం కాదు. అందరం కలిసి పోరాడదామని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు..

# ఆర్థిక రంగాన్ని బ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

**అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగులకు బాసటగా కూటమి ప్రభుత్వం**

**వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి, మార్చి01( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్ర ఆర్థిక రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా దివాలా తీయించి, బ్రష్టు పట్టించిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో వారు చేసిన అప్పులకు, ప్రస్తుతం వస్తున్న రాష్ట్ర ఆదాయంతో పాటు అదనంగా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉన్నదని ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటన లో మంత్రి ఫరూక్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్ వాడీల వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్ వాడీ కేంద్రాల మౌళిక సదుపాయాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

### ఆలస్యంగా జీతాల చెల్లింపుకు శాశ్వత చెక్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి ఫరూక్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సులభతరంగా, సాంకేతికతను అందిపుచ్చుకొని సేవలందించేందుకు వీలుగా 58,204 మంది అంగన్ వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడానికి 5జి సేవలతో సిబ్బంది విస్తృత సేవలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు చేస్తున్న కృషికి నిదర్శనంగా పేర్కొనవచ్చని అన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 బడ్జెట్ లోనే రూ. 20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్ వాడీలకు అండగా నిలిచిన ఘనత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అంగన్ వాడీలలో సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా అన్ని చర్యలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్ వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా ఉన్నతీకరించిందని అన్నారు. దీంతో మినీ అంగన్ వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాల చెల్లింపులతోపాటు, కొత్తగా 5,000 మంది అంగన్ వాడీ సహాయకులను ప్రభుత్వం నియమించనున్నదని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అంగన్ వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు.

### ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

గత ప్రభుత్వ విధ్వంసపాలన కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా ప్రజలందరి మన్ననలు పొందుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్లిందన్నారు. చేసిన తప్పులను, పాపాలను కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వ పాలకులందరూ కూటమి ప్రభుత్వాన్ని, కూటమి నాయకులను టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పిస్తుండడం చూసి రాష్ట్ర ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు

# రైల్వే కోడూరులో మెగా జాబ్ మేళ

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు.



**ఓబులవారిపల్లి మార్చి 1 రిపబ్లిక్ న్యూస్**

నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా పోస్టర్ ని ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి ముక్కవారిపల్లి లో ఆవిష్కరణ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్చి 05 గురువారం ఉదయం 8 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించబడనుంది. రైల్వే కోడూరులోని శ్రీ సాయి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ శ్రీ సిటీ, మేనకూరు సెజ్, ఈఎంసీ క్లస్టర్ తిరుపతి, చెన్నై ప్రాంతాలకు చెందిన సుమారు 15 బహుళజాతీయ కంపెనీలలో 630కు పైగా ఉద్యోగాల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు తప్పనిసరిగా https://naipunyam.ap.gov.in/ లింక్ ద్వారా 04-03-2026 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. బిల్డ్ యువర్ రెసుమె పై క్లిక్ చేసి ఆధార్ ఓటీపీ ద్వారా నమోదు చేసుకుని, సిటిజన్ లాగిన్ ద్వారా సంబంధిత జాబ్ మేళాకు అప్లై చేసి అడ్మిట్ కార్డ్‌తో ఇంటర్వ్యూలకు హాజరుకావలసిందిగా సూచించారు. ఇతర వివరాల కోసం 9052717078, 9988853335 నంబర్లను సంప్రదించవచ్చు.

# విద్యుత్ ఘాతానికి వ్యక్తి బలి.





**ఓబులవారిపల్లి మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** చిట్వేల్ మండలం పోళ్ళోపల్లి పంచాయతీ పత్తికుంట వారిపల్లి గ్రామానికి చెందిన రాఘవ నరసరాజు విద్యుత్ ఘాతానికి గురై ఆదివారం మృతి చెందారు, పోలంలో పనుల నిమిత్తం పోవడంతో అక్కడ విద్యుత్ ఘాతానికి గురవడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మృతుడి స్వగ్రాహానికి చేరుకుని ఆయనపార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట కూటమి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధనేతర ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయండి

### జేపీసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ డా. కె. విజయ్ డిమాండ్



**అనంతపురం ఎడ్యుకేషన్, మార్చి 01,(రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష పరిధిలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులకు వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల ఫోరం జేపీసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ డా. కె. విజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డా. కె. విజయ్ మాట్లాడుతూఅనంతపురం జిల్లాలో 62 మంది, శ్రీ సత్యసాయి జిల్లాలో 11 మంది కుక్స్, అసిస్టెంట్ కుక్స్, చౌకిదార్లు, వాచ్‌మెన్లు, స్వీపర్లు, వార్డెన్లు తదితరులు 2025 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో విధుల్లో చేరినప్పటికీ, గత ఆరు నెలలుగా వారికి వేతనాలు చెల్లించడంలేదన్నారు.ప్రతి నెల రూ.15 వేలు చొప్పున వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క నెల వేతనం కూడా అందజేయలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న బోధనేతర ఉద్యోగాల నియామకాలు నిర్వహించినప్పటికీ, వీరికి వేతనాలు విడుదల చేయకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. అందులో భాగంగా వేతనాలు రాక ఉద్యోగులు అప్పులు చేసి కుటుంబాలను గడుపుతున్నారన్నారు. అయితే వారు చేసిన అప్పులకే నెల వేతనాలు సరిపోతున్నాయని, చేసిన అప్పులను తిరిగి సరిగా చెల్లించక పోవడంతో మళ్లీ అప్పు పుట్టే పరిస్థితి వారికి లేదని అందున కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చిరు ఉద్యోగుల పెండింగ్ వేతనాలను విడుదల చేసి, వారి పేర్లను ఆప్కాస్‌లో నమోదు చేయాలని డా. కె. విజయ్ కోరారు

# లింగాపురంలో పోలీసుల సోదాలు

### ఆరు మోటార్ సైకిళ్లు, 11క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం



**బండి ఆత్మకూరు, మార్చి 01, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో పోలీసులు సోదాలు జరిపారు. ప్రజల భద్రత,రక్షణ ప్రధాన లక్ష్యంతో నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుకు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారు జామున ఎస్ఐ జగన్మోహన్ సిబ్బందితో కలిసి లింగాపురం గ్రామంలో అనుమానాస్పద ప్రదేశాలతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరైన ధ్రువపత్రాలు లేని ఆరు మోటార్ సైకిళ్లు, 11 అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. అనంతరంగ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాలు, సి సి కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, బియన్ఎస్ కొత్త చట్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని ఎస్ ఐ సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ఈ సోదాల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై అశోక్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సందర్శన



**అవుకు మార్చ్ 01 రిపబ్లిక్ (న్యూస్)**అవుకు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అవుకు ఎస్సై అశోక్ సందర్శించారు ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న బాలికలతో సమావేశమై రాబోయే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆందోళన చెందకుండా ధైర్యంగా సిద్ధం కావాలని సూచించారుపరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా సమయపాలన పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారుఅదేవిధంగా పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తానని హామీ ఇచ్చారు పోలీస్ శాఖ తరపున విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారుపాఠశాల సిబ్బంది ఎస్సై అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు

## మడకశిరలో యాదవ కమిటీ కొత్త పదవుల ఎన్నికలు



**మడకశిర, మార్చి01 (రిపబ్లిక్ న్యూస్)** మడకశిర యాదవ కళ్యాణమండపంలో అఖిలభారత యాదవ సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు మడకశిర యాదవ తాలూకా కమిటీ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో కొత్త పదవులను ఎన్నుకోవడం జరిగింది. రోళ్ల మండలానికి చెందిన సన్నతిమ్మప్ప గౌరవాధ్యక్షుడిగా, బల్లెకట్ట ఈరన్న ఉపాధ్యక్షుడిగా, బూదిపల్లి జయరాములు ప్రధాన కార్యదర్శిగా, సింగేపల్లి మల్లికార్జునప్ప కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండుమల రాధాకృష్ణప్ప సాకారంతో ఈ తీర్మానం ఆమోదించబడింది.కార్యక్రమానికి గుడిబండ సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, బూదిపల్లి నాగభూషణ యాదవ్, జమ్మల బండ మంజునాథ్ యాదవ్, బంగి భగవాన్ యాదవ్, తిమ్మారెడ్డి యాదవ్, గోవిందపురం జయరాం యాదవ్, ఆగిలి మండల చెంచప్ప యాదవ్, రోళ్ల మండల ఈరన్న యాదవ్, అమరాపురం మండల గోవిందప్ప యాదవ్ తదితర యాదవ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు యాదవ సోదరులు ఐక్యంగా పనిచేయాలని, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాయలసీమలో ఇంటర్నేషనల్ పాఠశాల

# నా కల సాకారమైంది.

## డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి.




**నంద్యాల మార్చి 1( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో 1989 లో అయిదు మందితో ఎన్జీఓ కాలనీలో బ్యాంకింగ్ కోచింగ్ ఏర్పాటు చేశాను దినదినాభివృద్ధి చెందుతూ దేశం లోనే నంద్యాల పట్టణానికి శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ పేరు అంబాసిడర్గా మారిపోయింది అని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత శ్రీ గురు రాజా విద్యాసంస్థల ఫౌండర్ పి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారుదేశంలో ఉన్న అన్ని బ్యాంకుల్లో తమ కోచింగ్ సెంటర్లో చదివిన విద్యార్థులు బ్యాంకుల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. ఆదివారం బాబా నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో గురురాజా విద్యా సంస్థల 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధినేత పి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ గుర్రాజా విద్యా సంస్థలుదినదినాభివృద్ధి చెందుతూ కుమారులు షేక్షావలి రెడ్డి,మౌలాలి రెడ్డి లు నిర్వహిస్తూ అందరి మన్న న లను అందుకున్నారన్నారు2003 లో ఎన్జీఓ కాలనీలో శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ను ఏర్పాటుచేయడంతో ఊహించని విధంగా తల్లిదండ్రులు మా పై నమ్మకంతో మా పాఠశాలలో చేర్పించారన్నారు. చదువు,క్రీడలు,క్రమశిక్షణతో విద్యార్థులు అన్ని రంగాల్లో నిష్టాయుతులై నంద్యాలకు, తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచిపేరు తీసుకొచ్చారని అన్నారు.రాయలసీమ లో ఎందరో విద్యార్థులు చదువుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధ కలిగించిందని అన్నారు.నంద్యాలలో ఇంటర్ నేషనల్ పాఠశాల ఏర్పాటుచేయాలని 15 ఏళ్లుగా కలలు కన్నానని అన్నారు.అమెరికాలో ఉన్న కూతురు,కోడలి వద్దకు వెళ్లి 45 రోజులు అక్కడ ,వివిధ పాఠశాలల్లో బోధన విధానంపై వివరాలు తెలుసుకున్నానని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం నన్ను మాత్రమే దుబాయ్,సింగపూర్ కు 10 సార్లు వెళ్ళి గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో నైపుణ్యం సాధించేందుకు ఎంతో దోహదపడ్డాయి అన్నారు.రాయలసీమలో నా కల సాకారం చేసుకోవడానికి మూడేళ్ల సమయం పట్టిందన్నారు.నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం బాబానగర్ లో 18 ఎకరాల సువిశాల స్థలంలో గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటుచేసి మొదటిసారి 400 మంది విద్యార్థులు చేయడంతో వారికి 300 మంది సిబ్బంది అహర్నిశలు పని చేయడంతో ,వారికి అన్ని సౌకర్యాలు కల్పించానన్నారు.మరో రెండు,మూడు నెలల్లో పూర్తి అవుతుందన్నారు.

ఎన్జీఓ కాలనీలో ఉన్న మా కోచింగ్ సెంటర్,పాఠశాల యథావిధిగా కొనసాగుతాయని ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారుప్రస్తుతం ఇంటర్ నేషనల్ పాఠశాలలో 0 నుంచి 8 వరకు మొదట ఉంటుందని ప్రతియేటా 9 నుంచి ఇంటర్ వరకు పొడిగిస్తామని అన్నారు.

సీబీఎస్,స్టేట్ సిలబస్ పై విద్యార్థులకు,తల్లిదండ్రులకు అర్థం అయ్యే విధంగా చెప్పుకొచ్చారు.23 ఏళ్లుగా మా పై నమ్మకం పెట్టుకున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఇంటర్ నేషనల్ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రతి రోజు విద్యార్థుల ఆసక్తి మేరకు అన్ని రకాల క్రీడలు ఆడేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారునిష్ణాతులైన ఉపాధ్యాయులు ఇక్కడే ఉండి విద్యను అందిస్తారన్నారు.ఉపాధ్యాయు లలో కంటెంట్,కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారితోనే విద్యార్థులకు అవసరమయ్యే విద్యా అందిస్తామని అన్నారు.బ్యాంకింగ్ రంగంలో నేటి వరకు 45 వేల మందికి వివిధ బ్యాంకుల్లో ఉద్యోగాలు వచ్చాయన్నారు.

శ్రీ గురురాఘవేంద్ర ఇంటర్ నేషనల్ పాఠశాల సైతం,బ్యాంకింగ్ కోచింగ్ కు ఎంత పేరు వచ్చిందో అంతకు పది రెట్లు తాము స్థాపించిన ఇంటర్నేషనల్ పాఠశాలకు,నంద్యాలకు,విద్యార్థులకు,తల్లిదండ్రులకు పేరు వచ్చేలా కృషిచేస్తున్నా మన్నారువిద్యార్థులకు చదువు,క్రీడలతో పాటు మంచి పౌష్టిక ఆహారం,చల్లని వాతావరణం,కాలుష్యం లేని ఆహ్లాదకరమైన ప్రదేశం కూడా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఒక్కసారి శ్రీ గురురాఘవేంద్ర ఇంటర్నేషనల్ పాఠశాల సందర్శిస్తే ఎవరు తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపించరన్నారు.






# ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించండి

### వినతి పత్రాన్ని అందచేసిన ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయు

**ఆదోని ప్రతినిధి, మార్చి01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం రోజునవిజయవాడ నందు ఉండవల్లి నివాసం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు, ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించవల్సిందిగా కోరడమైనది.ఆదోని రెవెన్యూ డివిజన్ లో అత్యధికంగా వలసలు వెళ్తారని వలసలను అరికట్టి వ్యవసాయ ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలు ముఖ్యంగా టెక్స్ టైల్ పార్క్,మరియు ఏ ఐ ఆధారిత స్కిల్ సెంటర్ మరియు అనేక కంపెనీలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తద్వారా అత్యంత వెనకబడిన రెవెన్యూ డివిజన్ ను శరవేగంగా అభివృద్ధి చెందేందుకు చర్యలు



తీసుకోవాలని కోరారు.ఆదోని నియోజకవర్గ పరిధిలో నూతన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి మంచి నీటి సరఫరా చేసి నీటి కష్టాలు తొలగించాలని,ఆదోని లో మాస్టర్ ప్లాన్ అమలు చేసి ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని, ప్రభుత్వ విద్య సంస్థలు (ఇంటర్ మరియు డిగ్రీ మరియు పీజీ సెంటర్ ను )ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల కు సొంత భవనాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సొంత భవనం,గత ప్రభుత్వ రాక్షస నిర్ణయాల వల్ల నిలిచిపోయిన అరెకల్ గ్రామం లో ఆదోని ఐటీఐ కళాశాల ప్రారంభించాలని తద్వారా విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తారని తెలపడం జరిగింది.ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఆదోని రూపు రేఖలు మారుస్తానని తెలిపారు.రాబోయే ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని కూటమి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని తద్వారా ప్రతిపక్షం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అప్పుల్లో ఉన్న ఎటువంటి సంక్షేమం అభివృద్ధి ఆగదని రాష్ట్రం పురోగతి చెందిందని తెలిపారు

# కొప్పుల ప్రసాద్ కు "కళా తరంగ విశిష్ట పురస్కారం"..

**నంద్యాల ఫిబ్రవరి 1( రిపబ్లిక్ న్యూస్) :** శ్రీ రంగ మాధురి కళాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ హార్మోనిస్ట్ మరియు కందుకూరి విశిష్ట సేవా పురస్కార గ్రహీత స్వర్గీయ దాసరి రంగముని సంస్మరణ సభ ఆదివారం నాడు సి క్యాంప్‌లోని టి.జి.వి. కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది.కార్యక్రమానికి కళారత్న పత్తి ఓబులయ్య (అధ్యక్షులు, టి.జి.వి. కళాక్షేత్రం) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మిడుతూరు పి. దశరథ రామయ్య, డా!! హరికిషన్ పాల్గొని, రంగముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రంగముని కళా రంగానికి అందించిన సేవలను, వారి వ్యక్తిత్వాన్ని కొనియాడారు. అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి "కళా తరంగ విశిష్ట పురస్కారాలు" అందజేశారు. సాహిత్య రంగానికి కాను నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాదు ఎంపిక చేసి ఘనంగా సత్కరించడం జరిగింది సాంస్కృతిక ప్రదర్శనలు,కార్యక్రమంలో భాగంగా శ్రీ యుగంధర్ బాబా యాదవ్ బృందం నిర్వహించిన ఆధ్యాత్మిక భజన కీర్తనలు అలరించాయి.



అలాగే, చిన్నారులచే ప్రదర్శించబడిన సంగీత, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, పాల్గొన్నారు

కార్యక్రమ నిర్వహణను దాసరి వెంకట రమణ పర్యవేక్షించారు.కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు,శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర నీలం వేంకటేశ్వర్లు రఫీ తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**మహానందిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి**





**మహానంది,మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్):-** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం రాత్రి మహానందిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి,సరైన దృవపత్రాలు, హెల్మెట్ లేని పలువురి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలు సీజ్ చేస్తామని, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనంది పోలీస్ సిబ్బంది కిషోర్ కుమార్,రమణ,శేషన్న పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో విత్తన పసుపు దగ్ధం

**సుమారు రూ.60,000 పైగా నష్టం**





**మహానంది, మార్చి 01, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బోడెద్దుల ఆంజనేయులు అనే రైతుకు చెందిన విత్తనం పసుపు ప్రమాదవశాత్తు కాలిపోయింది. గ్రామ సమీపం లోని పోలేరమ్మ గుడి వద్ద విత్తన పసుపును ఉంచుకోగా కాలిపోయిందని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.60 వేల పైగా నష్టం వాటిల్లిందన్నారు.ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అంటించారా ?అనే వివరాలు తెలియాల్సి ఉందని రైతు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ




**గుత్తి మార్చి 01 (రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుత్తి సి.ఐ రామారావు మరియు సిబ్బంది, వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో కలిసి గుత్తి పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళల సాధికారత, భద్రత మరియు సమాన హక్కులపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీ గుత్తి పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుంచి ప్రారంభమై పట్టణంలోని ముఖ్య రహదారుల మీదుగా సాగింది. మహిళల గౌరవం, సమానత్వం, భద్రతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నవారు ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ రామారావు గారు మాట్లాడుతూ, "మహిళలు సమాజానికి వెన్నెముకలాంటి వారు. వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా మనమందరం ఒక్కటిగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ అమీర్ ఖాన్ ఏఎస్ఐ మాణిక్యం, పోలీస్ సిబ్బంది, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏ .ఆనంద్ ను ఏకగ్రీవం




**హిందూపురం ప్రతినిధి, మార్చి 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజున 27, 28 ఫిబ్రవరి 2026న సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం నందు బరంపురం లో నీ షాది మహల్ ఫంక్షన్ హాల్ యందు రెండు రోజులు పాటు జరిగిన యు.టి.యు.సి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసుకుని అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అందులో కర్నూలు జిల్లా నుండి యు.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులుగా ఆవుల ఆనంద్ ను ఎన్నుకోవడం జరిగింది .నాపై నమ్మకంతో ఎన్నుకొన్న నాయకులందరికీ కూడా పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్న నాకు ఇచ్చిన ఈ పదవికి తగు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

# చిరుత దాడిలో దూడ మృతి



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**
చిరుత దాడిలో దూడ మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది బాధిత రైతు కథనం మేరకు... మండలంలోని పందిల్లపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లికి చెందిన గిరికి పశువుల మంద ఉంది ఈ క్రమంలో పశువులను మేత కోసం అడవిలోకి తీసుకెళ్లారు అడవిలోనే పెద్ద ఒక్కిరి వద్ద పశువులు మేస్తుండగా మందపై చిరుత దాడి చేసింది ఈ దాడిలో దూడ మృతి చెందినట్లు రైతు గిరి తెలిపాడు తరచు చిరుత అడవిలోకి వచ్చి పశు సంపదను నాశనం చేస్తోందని ఈ సందర్భంగా రైతు వాపోయాడు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని చిరుత నుంచి పశు సంపదను కాపాడాలని రైతుల కోరుతున్నారు.

# బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**



శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దు జరిగింది రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక తమిళనాడు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో బోయకొండ భక్త జనసంద్రమైంది ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మకు విశేష అభిషేకము అలంకరణ గావించారు. పెద్ద భోగము,చిన్న భోగము తదితర ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పలు ఏర్పాటులను నిర్వహించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

**3న బోయకొండ గంగమ్మ ఆలయం మూసివేత**

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని ఈనెల 3న మూసివేస్తున్నట్లు ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు ఈనెల 3న మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి చంద్రగ్రహణం ఉంటుందని ఈ సందర్భంగా ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమ్మవారి ఆలయాన్ని తెరచి ఉంచుతామని తర్వాత మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు నాలుగున మరుసటి రోజున బుధవారం ఉదయాన్నే ఆలయ శుద్ధి గంగమ్మకు అభిషేకం అనంతరం యధావిధిగా భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గుర్తించి సహకరించాలని కోరారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన సీఐ జనార్ధన్.



**హిందూపురం:మార్చి01(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండూరు క్రాస్ రోడ్ వద్ద హిందూపురం రూరల్ సిఐ కె.జనార్దన్ , ఎస్ఐ నరేంద్ర మరియు సిబ్బందితో కలిసి వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పెద్ద వాహనాలు నడిపే వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని సిఐ కె.జనార్ధన్ వాహనదారులకు వివరించడం జరిగింది. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ, ఆర్థిక నష్టాల గురించి అవగాహన కల్పించారు. తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# అమర కృష్ణాపురంలో రామాలయం ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అమర కృష్ణాపురం గ్రామంలో గ్రామస్తుల ఐక్యతతో నిర్మించిన శ్రీ రామాలయంలో ప్రాణ ప్రతిష్ట మహోత్సవం రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉత్సాహం, భక్తి శ్రద్ధల మధ్య జరిగిన ఈ వేడుకలు గ్రామాన్ని పుణ్యక్షేత్రంలా మారుస్తూ భక్తులను ఆకట్టుకున్నాయి. మొదటి రోజు ఉదయం పండితుల ఆధ్వర్యంలో గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చండీ హోమం, నవగ్రహ పూజలు, వాస్తు శాంతి తదితర శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు ప్రధాన కార్యక్రమమైన ప్రాణ ప్రతిష్టను ఘనంగా నిర్వహించి, దేవతామూర్తులకు మహామంగళహారతి సమర్పించారు. వేదమంత్రాల ఘోషల మధ్య ఆలయ ప్రాంగణం



ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.
ఈ సందర్భంగా రెండు రోజులపాటు నిత్య పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబానికి తీర్థప్రసాదాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని మహిళలు భక్తి గీతాలతో చెక్కల భజనలు, కోలాటాలు నిర్వహించి ఉత్సవానికి మరింత శోభను తెచ్చారు. రాత్రివేళ ప్రత్యేక పూజలు, హారతులు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు.
చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా చౌడేపల్లి, పుంగనూరు, సోమల, సదుం మండలాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కర్ణాటక రాష్ట్రం నుంచి సైతం భక్తులు వచ్చి మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా సేవలందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్తుల సహకారం, ఐక్యత వల్లే ఈ ఆలయ నిర్మాణం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ధార్మిక సేవలు కొనసాగుతాయని పెద్దలు తెలిపారు. ఈ మహోత్సవం గ్రామంలో ఐక్యత, భక్తి భావాలను మరింత బలపరిచిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# శ్మశాన వాటికల కోసం యాత్రను విజయవంతం చేయండి

**మార్చి 5న కళ్యాణదుర్గం నుండి ప్రారంభం..**

**16న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా**

**ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**

**అనంతపురం క్రైమ్, మార్చి 01,(రిపబ్లిక్ న్యూస్):**
మనిషి చనిపోతే పూడ్చుకోవడానికి శ్మాశానాలు కరువయ్యాయని, వాటి కొరకు ఉద్యమాలు చేయాల్సి వస్తోందని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు శ్మాశాన వాటికల సాధన కోసం జీపు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో భాగంగా ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి బి సురేష్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు,ఐఎంఎం బాషా,బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక టివి రెడ్డి,పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు,రాయలసీమ విద్యావంతల వేదిక వెంకటేష్,అనంత పరక్షణ వేదిక



సోమర రాహుల్, మాదిగ హక్కుల పోరాట సమితి చియ్యేడు నారాయణస్వామి,నవయువ సమాఖ్య విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్మాశాన వాటికల సమస్యలు అనేకంగా ఉంటున్నాయని తెలిపారు. ఇప్పటికే శవాలను ఇళ్ల ముందర ఉంచుకొని బాధలు పడిన సందర్భాలు అనేకమన్నారు. చస్తే పూడ్చుకోవడానికి పోరాటాలు,ఉద్యమాలు చేయాల్సి రావడం మరింత సిగ్గుచేటన్నారు. శ్మాశాన వాటికల పరిష్కారం కోసం అధికారులు,రాజకీయ నాయకులకు పలు దఫాలుగా విన్నవించుకున్నా కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. కొన్ని సందర్భాలలో శవాలను కార్యాలయాలు దగ్గర ఉంచుకొని ధర్నాలు చేసినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. చనిపోయినప్పుడు అధికారులు, నాయకులు మాయమాటలు చెప్పి కనుమరుగవుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. శ్మాశానాలు దర్జాగా కబ్జా చేస్తూ పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఫిర్యాదులు చేసినా ఎక్కడ కూడా చర్యలు లేవన్నారు. ప్రతి గ్రామంలోనూ జనాభా దామాషా ప్రకారం స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అలాగే ప్రహరీ గోడ నీటి వసుతులాంటి సౌకర్యాలు కల్పించాలి. శ్మాశానాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జీపు యాత్ర 14 నియోజకవర్గాల్లోను కొనసాగుతోందని అలాగే శ్రీ సత్య సాయి,అనంతపురం కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపడుతున్నట్లు జీపు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జేఏసీ నాయకులు ఈశ్వరయ్య,అదాం,లక్ష్మణ, హరిబాబు,కేశగాళ్ల ప్రసాద్,ఆనంద్, సురేష్,అది,కదిరప్ప, సుధాకర్,పెద్దన్న, శ్రీరాములు,బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మను దర్శించుకున్న గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 01 రిపబ్లిక్ న్యూస్**



శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి దర్శించుకున్నారు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ ఆలయానికి వచ్చే భక్తుల పట్ల స్నేహభావంగా మెలగాలని సిబ్బందికి సూచించారు అదేవిధంగా పారిశుద్ధ చర్యలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. వీటితోపాటు పుష్కరిణి పార్కు వంటి ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని వాటిని మెరుగుపరిచే పనులు చేయించాలని ఆయన అధికారులను కోరారు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు, సోమశేఖర్ నాయుడు, పాలెం రెడ్డి, శివ ,మనీ ,గోపి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎపిడబ్లుజెఎఫ్ ,ఎపిబిజెఎ పిలుపు

**అనంతపురం సంక్షేమం, మార్చి 01,(రిపబ్లిక్ న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిడబ్లుజెఎఫ్ ,ఎపిబిజెఎ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు ఎపిడబ్లుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.షఫీవుల్లా ,ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.

**జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం కేటాయించాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, పెన్షన్, మీడియా కమిషన్ ఏర్పాటు తదితర 13 రకాల అంశాల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ చలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉందన్నారు.జర్నలిస్టుల వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని వారు సూచించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం చొప్పున కేటాయిస్తామని గత ప్రభుత్వం జీవో జారీచేసి దరఖాస్తు స్వీకరించిందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాల కేటాయింపుకు ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి తగిన ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు . "చలో విజయవాడ" లో భాగంగా నగరంలో జర్నలిస్టుల ప్రదర్శన అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీ సభ జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోనూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావలని విజ్ఞప్తి చేశారు.

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో జిల్లాలో కంట్రోల్ రూములు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

### కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 8500292992



**అనంతపురం కలెక్టరేట్, మార్చి 01,(రిపబ్లిక్ న్యూస్):** ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్, అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 8500292992. అనంతపురం ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9493188818.కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8309598111.గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9866646648. ఇరాన్ – ఇజ్రాయెల్, తదితర దేశాల్లో చిక్కుకున్న జిల్లాకు చెందిన వారి బంధువులు సమాచారం, సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి.



**ఓబులవారిపల్లి మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిప ల్లె మండలం మంగపేట పంచాయతీ ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని త్రివేణి కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్న దక్షిరాజు శంకర్ రాజు గుండెపోటుతో మృతి చెందారు, సిఐటియు యూనియన్ లో ఆయన కార్యకర్తగా పనిచేస్తున్నారు సిఐటియు నాయకులు మృతుని స్వగృహంలో ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి ఘనంగానివాళులు అర్పించడం జరిగినది, అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసి ధైర్యం చెప్పటం జరిగినది


ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ దక్షిరాజు శంకర్ రాజు మరణం చాలా బాధాకరం, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప వ్యక్తి, ఎవరికి ఏమి కష్టం వచ్చినా వారి కోసం పోరాడే వ్యక్తి, సీఐటీయూ యూనియన్ బలోపేతానికి కృషి చేసిన ఒక మంచి కార్యకర్తను కోల్పోవడం తీవ్రమైన లోటు అని అన్నారు, వారి కుటుంబానికి సీఐటీయూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రేకులకుంట వెంకటేష్ మగటి శ్రీనివాసులు, మావిళ్ల శేఖర్, పుల్లగంటి రమణయ్య, పుల్లగంటి శ్రీనివాసులు పాల్గొని నివాళులు అర్పించారు

## 'సీఎం ప్రజావాణి'కి రెండేళ్లు పూర్తి




**హైదరాబాద్,మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సీఎం ప్రజావాణి' కార్యక్రమం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమం 74 శాతం సక్సెస్ రేటుతో ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొన్నది. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ఈ వేదికకు రాష్ట్రం నలుమూలల నుంచి బాధితులు భారీగా తరలివస్తున్నారు. ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 24 సెషన్లు పూర్తి కాగా, మొత్తం 1,12,245 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిలో 47,935 సమస్యలను అధికారులు పరిష్కరించారు. ప్రభుత్వ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగాలకు సంబంధించిన మరో 47,687 దరఖాస్తులను తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ బిడ్డల సమస్యల కోసం ప్రత్యేకంగా 'ప్రవాసి ప్రజావాణి' కేంద్రాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, రాబోయే రోజుల్లో ఈ పరిష్కార శాతాన్ని మరింత పెంచుతామని ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## రైల్వే కోడూరు నియోజకవర్గం ఎం.డి.పి.ఎస్ నూతన కమిటీ ఎన్నిక.







**ఓబులవారిపల్లి మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు నియోజక వర్గం లో ఎం డి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ఆదేశాల మేరకు ఎం డి పి ఎస్ రైల్వే కోడూర్ నియోజక వర్గం అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజక నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండిపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.వి రమణ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవ నూతన కమిటీ సభ్యులను మాదిగ దళ పోరాట సమితి లోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి


సివి రమణ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవ సంయుక్తంగా మాట్లాడుతూ

ఎండి పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ఆదేశాల అనుసారం మాదిగ దళ పోరాట సమితి సిద్ధాంతాలకు అనుగుణంగా మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా మాదిగ జాతి అభ్యున్నతి కోసం పాటుపడుతూ మాదిగ జాతి బిడ్డలకు నియోజక వర్గ, వ్యాప్తంగా ఎక్కడ ఏ సమస్య వచ్చినా మీరు ముందుండి మన జాతి బిడ్డల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తూ వారి వెన్నంటే ఉండాలని మనమందరం కలిసికట్టుగా మన జాతి బిడ్డల సమస్యలపై న్యాయం జరిగే వరకు పోరాడాలని అదేవిధంగా మీరు అనునిత్యం మన మాదిగ గ్రామాలలో పర్యటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరిస్తూ మన జాతి బిడ్డలలో చైతన్యం నింపుతూ వారికి ఎండిపిఎస్ పై అవగాహన కల్పిస్తూ మాదిగ దళ పోరాట సమితిని బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమం లో రైల్వే కోడూరు నియోజక అధ్యక్షులు అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు వెంకట సాయి , చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ పురుషోత్తం, తిరుపతి జిల్లా అధ్యక్షులు గురుశంకర్, తిరుపతి జిల్లా ఇన్చార్జి సుండుపల్లి రవి,అన్నమయ్య జిల్లా కార్యదర్శి రామరాజు( ఎంపీటీసీ ) రైల్వే కోడూరు మండలం అధ్యక్షులు మహేష్ , పుల్లంపేట మండల అధ్యక్షుడు శ్రీహరి, చిట్వేల్ మండల అధ్యక్షుడు ఎం హరికృష్ణ, ఓబులవారిపల్లె మండల అధ్యక్షుడు గంగాధర్, పెనగలూరు మండల అధ్యక్షులు హరిప్రసాద్,ఇంక ఎం డి పి ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య కమిషన్ రద్దు?

### ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం -అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆర్డినెన్స్

### ఉన్నత విద్యలో వరుస సంస్కరణలు -మండలి అధికారాలు కమిషనరేట్‌కు బదిలీ



**అమరావతి, మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** 'ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో అనాలోచితంగా తీసుకొచ్చిన కమిషన్‌ను రద్దుచేసి, పాత విధానంలో 'ఫీజుల నియంత్రణ కమిటీ'ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీనిపై న్యాయ సలహాలు తీసుకుంటున్న ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ సమావేశాల అనంతరం... ఆర్డినెన్స్ ద్వారా కమిటీని అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నెల 20లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిసింది. ఎందుకంటే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల కాలానికి ఉన్నత విద్య కోర్సుల ఫీజులు ఖరారు చేయాల్సి ఉంది. ఫీజుల ఖరారుకు కొంత సమయం అవసరమైనందున వీలైనంత త్వరగా ఫీజుల నియంత్రణ కమిటీని తీసుకురావాలని భావిస్తోంది. 2019కు ముందు రాష్ట్రంలో 'అడ్మిషన్లు, ఫీజుల నియంత్రణకమిటీ' (ఏఎఫ్ఆర్‌సీ) ఉండేది. వైసీపీ ప్రభుత్వం ఈ కమిటీని పక్కనపెట్టి 'ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను తీసుకొచ్చి విస్తృతమైన అధికారాలు ఇచ్చింది. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం... ఫీజుల భారాన్ని తగ్గించునేందుకు.. ఫీజులు ఎక్కువగా పెంచకుండా ఒత్తిడి చేసింది. మరోవైపు అసలు కమిషన్‌కు ఫీజుల ఖరారు అధికారం లేదంటూ పలు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. దానిపై విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కమిషన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కమిటీని తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కమిటీ ఏర్పాటు ద్వారా ఫీజుల ఖరారు విషయంలో ప్రభుత్వానికి కొంత వెసులుబాటు రానుంది. కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తులు, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే పరిస్థితి వస్తుంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉన్నత విద్య ఫీజుల ఖరారుకు ఫీజు నియంత్రణ కమిటీలే ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వమే దానిని కమిషన్‌గా మార్చి గందరగోళ పరిస్థితులు తెచ్చింది.

ఉన్నత విద్యాశాఖ ప్రక్షాళన ప్రారంభించిన ప్రభుత్వం.. తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కళాశాల విద్యా శాఖను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్చింది. సాంకేతిక విద్యా శాఖను రద్దుచేసి ఆ సిబ్బంది, ఆస్తులను ఉన్నత విద్య కమిషనరేట్‌కు బదిలీ చేసింది. ఉన్నత విద్యలో కేంద్రంగా వ్యవహరించిన ఉన్నత విద్యా మండలి అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేసింది. మండలి చట్టం పరిధిలో లేని ఎగ్జిక్యూటివ్, పరిపాలన అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. ఇకపై ప్లానింగ్, విద్యలో నాణ్యత, కరిక్యులమ్ సంస్కరణలు, పరిశోధనలకే మండలి పరిమితం కానుంది. దీంతో ఇకపై ఉన్నతలో కీలక అధికారాలన్నీ కమిషనరేట్‌కు బదిలీ అవుతాయి. అన్ని కోర్సుల అడ్మిషన్లను కమిషనరేటే చేపడుతుంది. ప్రస్తుతం ప్రైవేటు డిగ్రీ కాలేజీలు, బీఈడీ కాలేజీలు, పీజీ కాలేజీల అనుమతుల అధికారాలు మండలికి ఉన్నాయి. మరోవైపు నైపుణ్యాభివృద్ధి శాఖలోనూ కొత్తగా కమిషనరేట్ ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటుచేసిన ఉన్నత విద్య కమిషనరేట్‌లోకి పాలిటెక్నిక్ కాలేజీలు వచ్చాయి. ఇప్పటివరకూ ఈ కాలేజీలు సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ఉన్నాయి.

## నేడు అనంతగిరికి రాహుల్

### రేవంత్‌రెడ్డితో కలిసి డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు

### పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం

### డీసీసీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులతో ముఖాముఖి

### టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోనూ భేటీ



**హైదరాబాద్/మార్చి 1 రిపబ్లిక్ న్యూస్.** ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరికి రానున్నారు. స్థానిక హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఎయిరిండియా విమానంలో ఉదయం 9.15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న రాహుల్.. అక్కడి నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో అనంతగిరికి వెళతారు. అక్కడ తొలుత టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో కొద్దిసేపు ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై వారికి దిశానిర్దేశం చేస్తారు. దీంతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులతో పాటు వారి కుటుంబ సభ్యులతో కూడా రాహుల్ ముఖాముఖి మాట్లాడనున్నట్లు, వారితో కలిసి ఫొటోలు దిగనున్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం 8 గంటలలోగా డీసీసీ అధ్యక్షులు తమ కుటుంబ సభ్యులను శిక్షణ శిబిరం వద్ద అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకుల నుంచి సమాచారం అందింది.

**రాజ్యసభ స్థానాలపై నిర్ణయం!**

అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పీసీసీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ)లతో రాహుల్‌గాంధీ వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే పీఏసీతో భేటీలో ఈ అంశంపై చర్చ ఉండదని, అది కేవలం ఫొటో సెషన్‌గా మాత్రమే ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాయంత్రం 4.30 గంటలకు రాహుల్ అక్కడి నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా అనంతగిరి బాట పట్టారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం మధ్యాహ్నమే అనంతగిరి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ సచిన్‌రావు తదితరులు హరిత రిసార్ట్స్‌లో రాహుల్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాహుల్‌తోపాటు సీఎం రేవంత్ కూడా వస్తుండడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# నిర్లక్ష్య ప్రయాణం ప్రాణాలతో చెలగాటం



## ద్విచక్ర వాహనదారుల్లో మారని తీరు

## విధులలో అధికారుల అలసత్వం

## వాహనదారులు రోడ్డు నిబంధనల ఉల్లంఘన

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 01, అనంతపురం**

**ద్విచక్ర వాహనదారులు నగరంలో త్రిబుల్ రైడింగ్ కు మించినిర్లక్ష్య ప్రయాణం చేస్తున్నారు. వాహనాలలో ముగ్గురు లేక అంతకుమించి ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ప్రయాణించే వాహనదారులు కొందరు ప్రమాదవశాత్తు మృత్యువాత పడుతున్నారు. రోడ్డు దాటే క్రమంలో మలుపు కూడళ్లలో ప్రమాదాలెన్నో ..వీటి వలన మరణించిన వారి కుటుంబంలో విషాద ఛాయలు అలముకొన్న సంఘటనలు ఎన్నో.. నవ మాసాలు మోసిన తల్లికి గర్భ శోకం**

నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కూడలిలో ఆదివారం ఉదయం 10 గంటలకు వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారు. అందులోనూ పసిపిల్లలను పెట్రోల్ ట్యాంకు పై ఏకంగా ఇద్దరిని కూర్చోపెట్టుకొని అంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వాహనదారులకు సబబేనా.. పోనీ పెట్రోల్ ట్యాంకు పై కూర్చున్న పిల్లలకు రక్షణ ఏమైనా ఉందా అంటే అది కూడా కనిపించని సంఘటన "రిపబ్లిక్" దినపత్రిక కెమెరా క్లిక్ అనిపించింది. పసి పిల్లలను ఎత్తుకొని ప్రయాణం చేయాల్సిన వాహనదారులే ఇంత నిర్లక్ష్యానికి ఒడికట్టారు. వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నవ మాసాలు మోసిన తల్లికి గర్భ శోకాన్ని మిగిలిస్తున్నారు. ముక్కు పచ్చలారని పిల్లల ప్రాణాలను చిదిమేస్తున్నారు. ఆ బిడ్డలు ఏ జన్మలో ఏ పాపం చేసుకున్నారో తెలియదు కానీ... తల్లిదండ్రుల ఒడిలో ఉండాల్సిన పిల్లలు పెట్రోల్ ట్యాంకు పై ఉండడం జుగుప్సాకరం.. జాగ్రత్త వహించాల్సిన తల్లిదండ్రులే .. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం .. ఆ పసిప్రాణాలకు రక్షణ లేదా... నష్టం జరిగిన తర్వాత ఆ నష్టాన్ని పూడ్చుకోవాలంటే జీవితం సరిపోదు. నష్టం జరగకనే మేల్కొనాలి. జాగ్రత్తగా వ్యవహరించాలి. తల్లిదండ్రులు వాహనాలను నడిపేటప్పుడు పసిబిడ్డల రక్షణ జాగ్రత్తలు పాటించాలి. రెప్పపాటు తప్పిదం కుటుంబాన్ని చీకటిమయం చేస్తుందని వాహనదారులు గుర్తించుకోవాలి.

### ఐదు మందితో వాహన ప్రయాణం అతి కష్టమే

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించాల్సి ఉన్నా... వాటిని బేఖాదారు చేసి నగరంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏ అవసరమో ఏమో తెలియదు కానీ ఏకంగా ఐదు మంది కుటుంబ సభ్యులతో ఇబ్బందికరంగా ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు. వాహనంలో చివరిగా వృద్ధురాలిని కూర్చోబెట్టుకొని వెళ్తున్నప్పటికీ స్పీడ్ బ్రేకర్ ల వద్ద వృద్ధురాలు ప్రమాదవశాత్తు పట్టు తప్పితే పరిస్థితి ఏంటి.

ప్రాణాలు పోయే ప్రమాదం అంచున ప్రయాణం వాహనదారులకు కరెక్టేనా.. మలి వయసులో ఉన్న వృద్ధురాలకు ఏదైనా ప్రమాదం జరిగితే అతి కష్టమే.. ఇద్దరితో ప్రయాణం చేయాల్సిన వాహనదారులు అంతకుమించి ఒకే వాహనంలో ఇరుకుగా, ఇబ్బందికరంగా, భారంగా ప్రయాణించడం ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. అందులోనూ ఐదు మందితో వాహన ప్రయాణం అంటే అతి కష్టమే. మలుపు కూడళ్లలో అతి కష్టం మీద రోడ్డు దాటే అవకాశం ఉంది. అందులోనూ అధిక భారంతో ప్రయాణం.. వాహనం అదుపు తప్పితే పరిస్థితి ఏంటి అని గమనించకుండా.. వాహనదారులు ఇలా ప్రయాణం చేయడం కుటుంబాల ప్రాణాలని ఫణంగా పెట్టడమే అవుతుంది.

### ఫోన్ వ్యాపకంలోనే యువత ప్రయాణం



పిల్లలను పట్టుకోకుండా తల్లితండ్రులు వాహనాల్లో నిర్లక్ష్యంగా ఉన్నారు. పిల్లలను వెంటబెట్టుకుని వెళ్లేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించడం లేదు. వాటితో పాటు అధిక సంఖ్యలో ప్రయాణించేటప్పుడు అధిక స్పీడు తో వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రయాణించాల్సి ఉంది. నగరంలో కొందరు ఆకతాయిలు ద్విచక్ర వాహనాలను అధిక స్పీడుతో ఇష్టాసాంగ నడుపుతున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అందులోనూ మైనర్లు

వచ్చిరాని డ్రైవింగ్ తో తోటి ప్రయాణికులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. ఒక చేత్తో మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరో చేత్తో వాహనాన్ని నడుపుతూ భయాందోళనకు గురి చేస్తున్నారు. తోటి వాహనాదారులు భయం గుప్పెట్లో నడపాల్సి వస్తోంది. కొందరు యువత ఫోన్ వ్యాపకంలోనే వాహనాలను నడుపుతూ ఆ ఫోన్ మైకంలో పడి తమ వాహనాలను ఎటు నడుపుతున్నారో అర్థం కాని పరిస్థితి నగరంలో ఏర్పడింది.

### కూడళ్లలో ఆటోలు తోటి వాహనాలను ఢీ కొట్టే ప్రమాదం

మలుపు కూడళ్లలో ద్విచక్ర వాహనదారులు, ఆటో వాహనదారులు అడ్డదిడ్డంగా నడుపుతున్నారు. ద్విచక్ర వాహనాలకు ఆటో వాహనాలను ఎదురుగా కదుపుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారు. దీంతో నగరంలో ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటో వాహనదారులు మలుపు కూడళ్లలో ఎటువైపు తిరుగుతారో అటువైపు

ఇండికేటర్స్ వేసి తిరగాల్సి ఉంది .. అయితే ఆ ఇండికేటర్స్ ను ఉపయోగించకుండా .. తిరిగే మలుపులలో కనీసం చేయి చూపించకుండానే.. స్పీడుగా మలుపు వెళుతున్నారు. దీంతో ఆటో వాహనదారులు ఎదురుగా ఉన్న వాహనాలను ఢీ కొట్టే ప్రమాదం ఉంది. అందులోనూ

ఆటో డ్రైవర్లు వాహనాలకు ఆనుకొని మలుపులలో తిరుగుతుంటారు. దీనివలన తోటి వాహనాలకు తగిలి వాహనాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇవేవీ గమనించకుండా ఆటో డ్రైవర్లు తమ వాహనాలను స్పీడుగా నడుపుతున్నారు. తోటి ప్రయాణికులను ప్రమాదంలో నెట్టేస్తున్నారు. ఆటో డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు వెనక ముందు ఆలోచించకుండా ఇష్టారాజ్యంగానే నగరంలో వ్యవహరిస్తున్నారు.

### నగరంలో నంబర్ ప్లేట్లు లేని ఆటోలు రవాణా

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించినప్పటికీ ట్రాఫిక్ పోలీసులు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. పోలీసులు విధులు నిర్వర్తించకుండా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. విధులలో ఆలసత్వం వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై ట్రాఫిక్ డిఎస్పి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా వాహనదారులు







బేఖాతరు చేస్తున్నారు. ఇది తెలిసి కూడా ట్రాఫిక్ పోలీసులు ధ్రువపత్రాలను పరిశీలించకుండానే కాలం గడిపేస్తున్నారు.దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. షరా మామూలే అన్నట్లు ట్రాఫిక్ పోలీసుల వ్యవహారం నగరంలో కనిపిస్తోంది. ఆటోలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు, రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు పోలీసులు చలానాలు విధించాల్సి ఉన్నా.. వాహనాలకు జరిమానాలు సున్నా.. దీంతో ట్రాఫిక్ పోలీసులు సక్రమంగా నిధులు నిర్వర్తించేలా ట్రాఫిక్ డిఎస్పి పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

## రేపు ఓంకారం ఆలయం మూసివేత



**బండి ఆత్మకూరు, మార్చి 01, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో ఈనెల మూడవ తేదీ మంగళవారం రోజు ఆలయం మూసి వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన ఆలయ చైర్మెన్ అల్లే చెన్నారెడ్డి, అర్చకులు చక్రపాణి, మృగపాణిలతో కలిసి ఆలయం మూసివేత ప్రకటన విడుదల చేశారు. ఈనెల మూడవ తేదీన చంద్ర గ్రహణం కారణంగా ఆలయాన్ని ఉదయం 8:30కు మూసివేస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత బుధవారం రోజున ఆలయ శుద్ధి, సంప్రోక్షణ వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా స్వామివారి దర్శనం భక్తులకు కల్పించబడుతుందని ఆయన వివరించారు.

## నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్ళు స్వాధీనం - ఇన్స్పెక్టర్ అస్రార్ భాష**





**నంద్యాల క్రైం, మార్చి 1, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనగర్, ఫకీర్ పేట నందు ఆదివారం కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనగర్ నందు నేర చరిత్ర గలవారు, అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

## ఈ నెల 2వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరోమార్చి, 01 (రిపబ్లిక్ న్యూస్):** (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారాకూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com